


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 16 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# అలుపా అలకా..?

- ఎమ్మెల్సీ సీఆర్‌సీ ఎందుకీ మౌనం
- ఆయన టీడీపీలో ఉన్నట్టా? లేనట్టా?
- టీడీపీతో టచ్ మీ నాట్ వైఖరి..
- అధినేత, సీఎం బాబుతోను భేటీ కాలేదా?
- కొడుక్కి ఎమ్మెల్సీ టిక్కెట్ అడిగారా?
- అధిష్టానం నో చెప్పిందా?
- నాటినుంచే సీఆర్‌సీ కినుక..
- కుమారుడి అకాలమరణంతో డీలా పడ్డ సీఆర్‌సీ
- కారణం ఏదైనా అధినేత, అధిష్టానానికి దూరం..

## అధినేత బాబుకు దూరమవుతున్న సీఆర్‌సీ?

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

చెన్నంశెట్టి రామచంద్రయ్య(సీఆర్‌సీ) సీనియర్ పొలిటీషియన్. రాష్ట్ర రాజకీయాల్లో పరిచయం అక్కరలేని నేత. ఆయన ఏ పార్టీలో ఉన్నా కీలకంగా వ్యవహరిస్తారు. రాజ్యసభ, రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్సీ, పార్టీ పొలిట్‌బ్యూరో వంటి.. పదవులు ఆయన చుట్టూనే తిరుగుతుంటాయి. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాకా టీడీపీ తరుపున ఎమ్మెల్సీగా నామినేటెడ్ పదవి పొందిన తొలి నాయకుడు అయ్యారాయన. అటువంటి సీనియర్ నేత ఎందుకో ఇటీవల మౌనం వహించారు. అది ఎంతలా అంటే ఇప్పుడసలు ఎమ్మెల్సీ పార్టీలో ఉన్నారా? లేదా? అన్న అనుమానాలు ఆయన సొంత జిల్లా కడప నేతలకే వస్తున్నాయి. ఇప్పటిదాకా పార్టీకి సంబంధించిన ఏ ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనలేదాయన. టీడీపీతో టచ్ మీ నాట్ అంటున్నారట. చివరికి ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటూ వస్తున్నారు. కారణం ఏమిటో అంతుపట్టడం లేదు. 2లో

## ప్రకృతి వ్యవసాయ అభివృద్ధే

# ఏపీ లక్ష్యం

**కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభి నందనీయమని జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. బుధవారం పులివెందుల పట్టణ శివారులో గల ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్, లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ ను జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్ సందర్శించారు. వీరితో పాటు బెంగుళూరు కాన్సుల్ జనరల్ అమిత దేశాయ్, కే.ఎఫ్.డబ్ల్యు బ్యాంకు నుంచి నాచరల్ రిసోర్స్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్ కూడా అకాడమీని సందర్శించారు. ..మిగతా 2వ పేజీలో

## కొప్పర్తి పనులకు

# నేడు మోదీ శంకుస్థాపన

- కొప్పర్తి ఉత్తర బ్లాక్ అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం
- రూ.2,894.94 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక
- ప్రధాని నరేంద్రమోదీతో కర్నూలులో శంకుస్థాపన
- పాపాఘ్ని నదిపై వంతెన నిర్మాణానికి కూడా..




కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కొప్పర్తి పారిశ్రామిక వాడపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందించింది. ఓర్వకల్లుతో పాటు కొప్పర్తి అభివృద్ధికి హడ్కో, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి రూ.7,500 కోట్ల నిధులు సమీకరించాలని సంకల్పించింది. నిధులు విడుదల కాగానే కొప్పర్తిలోని 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్ ను రూ. 2,894.94 కోట్లతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్రమోదీ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. కర్నూలు పర్యటనకు వస్తున్న ఆయన షెడ్యూలులో కొప్పిర్తి పనుల ప్రారంభోత్సవంతో పాటు పాపాగ్ని నదిపై నిర్మించిన వంతెన నిర్మాణాన్ని చేర్చారు. ఆమేరకు ప్రధాని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్లోని కొప్పర్తిపై జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అసక్తి చూపుతున్నాయి. ఇటీవలే ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ సంస్థ ఎల్ఈడీ మానిటర్ల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. కొప్పర్తిపై పారిశ్రామిక రంగాల్లో వస్తున్న సానుకూల వాతవరణాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొంటోంది. నేడు కర్నూలులో పర్యటించనున్న ప్రధాని నరేంద్రమోదీ రూ.13,430 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని పీఓంవో తెలిపింది. ఇందులో రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, రహదారి, రైల్వే రంగాల ..మిగతా 2వ పేజీలో

## ఉల్లి రైతులను

# ఆదుకోవాలి

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఉల్లి రైతును ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. 2లో

## అబ్దుల్ కలాం అడుగుజాడలే..

# మనకు స్ఫూర్తిదాయకం

వై.వి.యు వి.సి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

5లో



## కొప్పర్తి పనులకు నేడు మోదీ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి ఊతమిచ్చే పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. కర్నూలు జిల్లా పర్యటనలో ప్రధానమంత్రి మోదీ సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల ప్రాజెక్టులు ఉండగా, ఇవి రాష్ట్రాభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కర్నూలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, రూ.2,880 కోట్ల వ్యయంతో కర్నూలు-3 పూలింగ్ స్టేషన్ అనుసంధాన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాయలసీమలో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచుతుంది.
అదేవిధంగా ప్రధానమంత్రి మోదీ ఓర్వకల్‌తో పాటు జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లలో రూ.4,920 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు, అలాగే పాపాఘ్ని నదిపై వంతెనకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ రెండు కారిడార్లు పూర్తయితే సుమారు రూ.21,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించనున్నాయి. అంతేకాకుండా లక్ష మందికి పైగా ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. రాయలసీమ పారిశ్రామిక వృద్ధికి ఇది కీలక దశగా నిలుస్తుంది.

## ప్రకృతి వ్యవసాయ అభివృద్ధే ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా జర్మన్ ప్రభుత్వ అంబాసిడర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని రైతులతో పాటు మరియు దేశంలోని మిగతా ప్రాంతాల వారికి కూడా, కృత్రిమ ఎరువులు మరియు పురుగు మందులను నివారించి ఆదాయా న్ని, నేల ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలో నేర్పడానికి ప్రకృతి న్యాచురల్ ఫార్మింగ్ వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధిచేయాలన్నారు.ప్రకృతి వ్యవసాయం లో పురోగతిని చూశానని, రైతులతో మాట్లాడటం వల్ల ప్రకృతి వ్యవసాయం అద్భుతమైన పురోగతి సాధించిందని అర్థం అవుతుందనన్నారు.ఈ విధానం గ్రామీణ సమాజం లోని రైతులకు,చిన్న కమతాలు ఉన్నవారికి కూడా,బలమైన ప్రభావాన్ని చూపు తోందని,రైతు ఉత్పత్తి, శ్రేయస్సుతో పాటు ఆదాయాన్ని పెంచు కోగలరని చెప్పారు. ఇండో-జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ అగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ చాలా ఆసక్తికరమైన ప్రాజెక్ట్ అని నేనుభా విస్తున్నానని,వ్యవసాయ నిపుణులు మరియు విశ్వవిద్యాలయ ఇంజనీర్ల తో కలిసి ప్రకృతివ్యవసాయ పద్ధతులను మెరుగు పరచ వచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ రోజుల్లో రైతులు చాలా కృత్రిమ ఎరువులను ఉపయోగి స్తున్నారని,చిన్న కమతాలు ఉన్న రైతులు మరీ ఎక్కువగా పురుగు మందులను వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రకృతి వ్యవసాయాన్ని అవలం బించడం ద్వారా, పెట్టుబడి చాలా తక్కువ గా ఉంటుందని మరియు పంట దిగుబడి ఫలితం చాలా మెరుగ్గా ఉంటుందని అన్నారు. జర్మనీ ప్రభుత్వం రాష్ట్రంలో సహాయం చేస్తుండటం నాకు చాలా గర్వంగా ఉందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతిని మరింత అభివృద్ధి చేస్తుందని, ఇది రైతుల జీవితాలకు చాలా లాభదాయకం అని భావిస్తున్నట్లు తెలిపారు . అకాడమీ లో జరుగుతున్న కార్యక్రమాలు చాలా సంతృప్తినిఇచ్చాయని,రైతు శాస్త్రవేత్తలలో మహిళలు కూడా ఉండటం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్మన్ కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు అందిస్తున్న సహకారం ఎన్నో ఫలాలను అందిస్తున్నాయని ప్రశంసిస్తూ ఈసందర్భం గా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత తరుణం లో మీ సహకారం మరింత అవశ్యం అని జర్మన్ బృందానికి గుర్తు చేసారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాటా ్లడుతూ. ముఖ్యంగా కడప జిల్లాలో హార్టికల్చర్ పంటలు బాగావిస్తృతంగా పండిస్తున్నారనన్నారు.దాంట్లో బాగా కెమికల్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ కాకుండా నాచురల్ విధానం తోటి ఆవు పేడ,ఆవు మూత్రంతో చేసినటు వంటి ఎరువులతో, కషాయాలతో,నాచురల్ ఇన్ ఇన్పుట్స్ తో పంటలు పండించే విధానానికి శ్రీకారం చుట్టారనన్నారు. దీనికి జర్మన్ ప్రభుత్వం ఫండింగ్ ఏర్పా టు చేశారని. కావున ఈ వ్యవస్థను చూడడానికి జర్మన్ బృందం వచ్చారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం లో జరుగుతున్నటువంటి పరిశోధనలు రైతాంగానికి లాభంచేకూరుతుం దనన్నారు. అదే విధంగా రైతులు సాయం తీసుకుంటూ నాలుగు సంవ త్సరాలు పాటు ట్రైనింగ్ అవుతారని, అలాగే మెంటార్స్ ట్రైనింగ్ అవుతారని, వాళ్లందరి తోటి ఇంటరాక్ట్ అవ్వడానికి, అలాగే నాచురల్ ఫార్మింగ్‌ను ప్రతి పొలంలోకి తీసుకు రావడానికి చేసే కృషి లో భాగంగా ఈ బృందం సందర్శన కలదనన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం ను పెంచుటకు జర్మన్ ప్రభుత్వం అందిస్తున్న సాయం గొప్పదన న్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అంబాసిడర్, బృందం వారిని, ప్రత్యేక కార్య దర్శి సన్మానించగా, ప్రత్యేక కార్యదర్శి వారిని జిల్లా కలెక్టర్ వారు, జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేక కార్యదర్శి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఏ ఓ శివారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారిచంద్ర నాయక్, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఆర్‌సీ..అలుపా? అలకా?

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

రాయలసీమలో బలమైన బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యను వరుసగా పదవులు వరిస్తున్నాయి. 1981లో రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలో చాలా కీలకంగా పని చేశారాయన. ఆ తరువాత 2008లో ప్రజారాజ్యంలో చేరి ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కాంగ్రెస్ పార్టీ తరపున 2011లో ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రివర్గంలో కొనసాగారు. రాష్ట్ర విభజన తరువాత సీఆర్‌సీ 2018లో వైసీపీలో చేరారు. అక్కడ ఆయన సీనియారిటీని గౌరవిస్తూ ఎమ్మెల్సీ ఇచ్చింది ఫ్యాన్ పార్టీ. కానీ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వైసీపీ అధిష్టానం మీదే తీవ్ర ఆరోపణలు చేస్తూ తిరిగి టీడీపీకి దగ్గరయ్యారు. 2023 జనవరి 3న వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరాడు. కూటమి సర్కార్ కూడా వెంటనే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చేసింది. తాను రాజీనామా చేసిన పదవికే నోటిఫికేషన్ రావడంతో మరో ఆలోచన లేకుండా ఈ సారి టీడీపీ తరపున అదే సీటు ఇచ్చేశారు. ఆ విధంగా కూటమి అధికారం చేపట్టాక నామినేటెడ్ పదవి పొందిన తొలి నాయకుడు సీఆర్‌సీనే. అంతవరకు బాగానే ఉన్నా ఇటీవల సీఆర్‌సీ పెద్దగా కనిపించడం లేదు. ఆయన గొంతు వినిపించడం లేదు. సబ్జెక్ట్ ఏదైనాసరే తన గళంతో దుమ్ముదులుపుతారన్న పేరున్న సీఆర్‌సీ ఎందుకు మౌన వ్రతం పాటిస్తున్నారు?.. అధిష్టానానికి, పార్టీ వ్యవహారాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారన్న చర్చ జరుగుతోంది. ఎంతలా అంటే చివరికి ఇప్పుడు ఆ పార్టీలో ఉన్నారా? లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

**కొడుకు అకాల మరణంతో..**

అయితే రాజకీయ సర్కిల్స్‌లో కొన్ని బలమైన కారణాలను కొందరు చూపుతున్నారు. తన కొడుక్కి కడప ఎమ్మెల్యే టికెట్ కావాలని ఎలక్షన్ టైంలో టీడీపీ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారట రామచంద్రయ్య. అలా కుదరదని అధినేత బాబు చెప్పేయడంతో తన ఎమ్మెల్సీ పదవినైనా తన కుమారుడికి ఇవ్వాలని పట్టుబట్టినా వర్కౌట్ కాలేదని తెలుస్తోంది. ఇక అప్పట్నుంచి కినుకు వహించినట్లు సమాచారం. కానీ, ఏ కొడుకునైతే రాజకీయంగా నిలబెట్టడం కోసం పాకులాడి సీటు ప్రయత్నాలు చేశారో.. అదే కొడుకు కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజులకే చనిపోయారని, ఆ తర్వాత ఆయన డీలా పడినట్టు కనిపిస్తోందని అంటున్నారు.



**అధినేతకు దూరంగా జరుగుతున్నారా?..**

కాగా, టీడీపీ ఆవిర్భావం తర్వాత మొట్ట మొదటి సారిగా కడపలో మేలో నిర్వహించిన మహానాడుకు లీడర్ టు కేడర్ తరలి వచ్చిన పార్టీ పండక్కి దుమ్మా కొట్టారాయన. అప్పుడే దీనిపై పెద్ద చర్చ జరిగింది. అంతేకాదు అధికారం చేపట్టిన 16నెలల కాలంలో ఇప్పటికి మూడు సార్లు సీఎం చంద్రబాబు జిల్లాలో పర్యటించారు. మంత్రి లోకేష్ రెండు రోజుల పాటు జిల్లాలోనే మకాం వేసి అధికారక కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. కానీ సీఆర్‌సీ నో అటెండెన్స్. ఆయన ఎక్కడా కనిపించలేదు. పార్టీ అధిష్టానానికి, అధినేతకు పూర్తి దూరం జరిగినట్లు కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబును కూడా ఎక్కడ కలిసినట్లు కనిపించలేదని అంటున్నారు. ఈ వైఖరిపైనే పార్టీ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. టీడీపీ కార్యక్రమాలతో పాటు సీఎం పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం చంద్రబాబుకు సీఆర్‌సీ బహిరంగ లేఖ రాసి వార్తల్లోకి వచ్చారు. పత్రికలకు కాలమ్స్ రాస్తూ ఉనికి చాటుకుంటున్నారు. కారణం ఏదైనా ఎమ్మెల్సీ సీఆర్‌సీ వ్యవహారతీరు టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశం అవుతోంది.

# జన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

### విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ప్రోత్సాహం

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** జన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ విద్యార్థిలో ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ప్రోత్సాహం.. జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి చెకుముకి సైన్స్‌సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతు న్నాయి ఈ కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శాస్త్రీయ అవగాహనను పెంచడానికి, మేధోశక్తిని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. ఈరోజు బద్వేల్ పట్టణంలోని స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయుడు జీవీ సుబ్బారెడ్డి గౌరవ అధ్యక్షులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి జెవి వి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడి దేవ దత్తంలు మాట్లాడుతూ "జన విజ్ఞాన వేదిక నిర్వహించే ఈ చెకుముకి పరీక్షలు విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడంలో, మేధాశక్తిని పెంచడంలో అపారమైన ఉపయోగం కలిగి స్తాయి. అక్టోబర్ 18న పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షలలో అందరూ తప్ప కుండా పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల స్థాయి (నవంబర్ 1), జిల్లా స్థాయి (నవంబర్ 23), రాష్ట్ర స్థాయి (డిసెంబర్ 12-14) పరీక్షలు జరగనున్నట్లు ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు పాల్గొని, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని పెంచేందుకు అధ్యాపక బృందం చురుకుగా పనిచేయాలని సూచిం చారు. జన విజ్ఞాన వేదిక 1988లో స్థాపించబడిన ప్రజా సైన్స్ ఉద్యమ సం స్థగా, విద్యార్థులకు శాస్త్రీయ పరిశోధనలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టి, పిల్లల భవిష్యత్తును ఆకారం ఇస్తోంది. ఈ చెకుముకి సంబరాలు ద్వారా విద్యా ర్థులు తమసృజనాత్మకతను ప్రదర్శించుకుని, ఉన్నత స్థాయిలకు ముందుకు సాగవచ్చని సంస్థ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ జెవివి మండల అధ్యక్ష కార్యదర్శులు శివప్రసాద్ పవన్ కుమార్ కోశాధికారి లాజర్ మరియు బాలుర ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల సంతృప్తి



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని శంఖవరం పొలంలో ప్రకృతి వ్యవసా యం కింద 20 సెంట్లు పొలంలో ఆకుకూరలు, కూరగాయలు, పూల చెట్లు, వివిధ రకాలైన నిరంతరం ఉపయోగపడే పంటలను రసాయనిక ఎరువుల పెట్టు బడి లేకుండా సహజ సిద్ధం గా వచ్చే ఎరువు మరియు ఆవు పంచకం తో తయారైన కృత్రిమ ఎరువులు వేసి పంటను పండిస్తు న్నామని మాస్టర్ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఇంతవరకు ప్రకృతి వ్యవసాయంపై రైతుకు మంచి దిగుబడి వచ్చిందని అన్నారు. వీటిని కొనుగోలు చేసేందుకు అక్కడక్కడ మార్కెట్లు ఏర్పాటుచేశారు.

## ఉల్లి రైతును ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతాంగానికి మనుగడే కరువైందన్నారు. స్వంత భూమి వున్న రైతుకు ఎకరాకు దాదాపు 90 వేలు, కౌలు రైతుకైతే అదే ఎకరాకు రూ.1,10,000ల వ్యయం అవుతుందని, కానీ నేడు అంత కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు అమ్ముకోలేక ప్రక్క రాష్ట్రాలకు వెళ్లినా సరైన ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ప్రభుత్వం మొదట ఉల్లి అధికంగా పండించే కర్నూలు జిల్లా రైతాంగానికి క్వింటాకు 1200 అందిస్తామని తెలిపి, తిరిగి ప్రభుత్వానికి నష్టమని పేర్కొంటూ హెక్టారుకు 50వేలు ఇస్తామని ప్రక టించారని, కర్నూలుతో పాటు కడప జిల్లాలో కూడా ఉల్లిని పండిస్తారని వివరించారు. కడప జిల్లా ఉల్లి రైతాంగానికి న్యాయం చేయాలని ఇదివరకే ఎంపీ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉల్లి రైతులకు ప్రభుత్వం హెక్టారుకు లక్ష రూపా యల సహాయం చేయాలని, ఉల్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని తరుణంలో త్వరలో కడప కలెక్టరేట్ ఎదుట 48 గంటల నిరాహార దీక్ష, అప్పటికి స్పందించని తరుణంలో బిక్షాటన చేసి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ద్వారా జిల్లా రైతాంగానికి తామే సహాయం చేస్తామని వివరించారు.

# విద్యా బుద్ధులతో వెలుగులు నింపాలి


### ప్రభుత్వ బడులపై నమ్మకాన్ని పెంపొందిస్తాం - యూటిఎఫ్ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విద్యా బుద్ధులతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మెగా డిఎస్సి-2025 ద్వారా ఎంపికై, ఉపాధ్యాయ విధులు చేపట్టిన వారికి అభినందనలు తెలిపారు. బుధవారం వేంపల్లె, చక్రాయపేట మండలాల్లో పలు పాఠశాలలను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ నమ్మకం, విశ్వాసంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు వచ్చే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ బడులపై విశ్వాసం, నమ్మకాన్ని పెంపొందించేకు దోహద పడాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిని నవ సమాజాన్ని తయారు చేసే బాధ్యతగా చూడాలన్నారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులకు కలిగించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యూటిఎఫ్ పనిచేస్తుందని, వృత్తి పరంగా అండగా నిలుస్తుందన్నారు. యూటిఎఫ్ బలోపేతానికి తమ వంతుగా శ్రమించాలన్నారు. అంతేకాకుండా యూటిఎఫ్ సహాధ్యక్షుడు సురేష్, కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ విద్యా బోధనకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, 12వ పిఆర్సి అమలులో జాప్యం తగదని, 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ నాలుగు డీఏలతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. హైస్కూల్ ప్లస్ ఖాళీ పోస్టుల భర్తీ, హైస్కూల్ ప్లస్ కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు, కార్యదర్శులు శ్రీనివాసులు, సివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడిన వారిపై ఉన్న కేసులను ఎత్తివేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, మండల నాయకుడు ఎంబడి పోలయ్య.



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలో పేదల పక్షాన భూమిలేని నిరుపేదల కోసం అహర్నిశలు కష్టపడుతున్న వారి మీద ప్రభుత్వాధికారులు కొంతమంది కక్ష కట్టుకొని రాజకీయ ఒత్తిళ్లకు గురై మా మీద కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని మండల సిపిఎం నాయకులు ఎంబడి పోలయ్య అన్నారు. అక్కెం గుండ్ల పొలంలో రైతులు చేసిన దాడులలో దెబ్బ తిన్నవారిపైననే కేసు నమోదు చేయడం, ఆనాటి నుండి ఇప్పటికీ వరకు కూడా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని బాధను వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం బడుగు బలహీన వర్గాల వారి కోసం ఎంతవరకైనా పోరాటం సాగిస్తామని ఇలాంటి కేసులు భరిస్తూనే ఉంటామని, ప్రజలు అధైర్య పడకుండా సమాజంలో మన హక్కులు మనం సాధించేంతవరకు మీరందరూ అండగా ఉండాలని ఆయన అన్నారు. గతంలో మాపై ఉన్న కేసులను తీసివేయవలసిందిగా తాసిల్దార్‌కు తెలియపరిచారు.

## విద్యార్థి దశలో చదువు,, సేవ రెండు కళ్ళు..

### ఎన్.ఎస్.ఎస్. ముగింపు శిబిరంలో డీన్ ఆచార్య సుబ్బరాయుడు



**పెండ్లిమర్రి, వైవియు, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశలో చదువు సేవ అత్యధిక ప్రాధాన్యత అంశంగా భావించాలని వై.వీ.యూ కామర్స్, లా అండ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వై. సుబ్బరాయుడు ఉద్బోధించారు. మిట్టమీదపల్లి, ఇసుకపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్-4,7 యూనిట్ల పి.ఓ. లు డాక్టర్ కె. లలిత, డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ముగింపు సమావేశం బుధవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య వై. సుబ్బరాయుడు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ్ భారత్, మొక్కల నాటడం, గ్రామాల్లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహణ, సైబర్ సెక్యూరిటీ, బాలికల విద్య, మహిళల సైబర్ భద్రత వంటి వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినందుకు పిఓ లను, వాలంటీర్లను అభినందించారు. ఎంబీఏ విభాగాధిపతి డా. పి. సరిత మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, స్వచ్ఛంద సేవకుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. వారం రోజుల పాటు సాగిన ఈ శిబిరం 100 మంది స్వచ్ఛంద సేవకులకు సర్టిఫికెట్లు, ఉత్తమ సేవకులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకులు, డా. రాజగోపాల్ రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.


## ఖాజీపేట సూక్ష్మకళాకారుడుకి తెలుగు వెలుగు మహానంది పురస్కారం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభా మందిరంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి (2025-2026) సందర్భంగా అంతర్జాతీయ తెలుగు భాషా సాహిత్యం-సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా ఖాజీపేటకు చెందిన షేక్ హాజీ గౌస్ సూక్ష్మ నిర్మాణాల కళారంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు తెలుగు వెలుగు జాతీయ మహానంది పురస్కారం-2025 అందుకున్నారు. పురస్కార గ్రహీతకు జ్ఞాపికను అందజేస్తూ తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షులు, సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల సాహితీవేత్తలు, సాంస్కృతిక ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతులు రసాయనక ఎరువులు తగ్గించుకోవాలి

### కోరమండల్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ చెన్నకేశవులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు వ్యవసాయ భూములలో ఎక్కువగా రసాయన ఎరువులు వాడకుదదని, పంటకు అవసరమైన మేరకు రసాయనక ఎరువులు వాడాలని కోరమండల్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ చెన్నకేశవులు, జిల్లా జిల్లా అసిస్టెంట్ మేనేజర్ సి. సురేంద్ర పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గోడౌన్ వద్ద కోరమండల్ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరమండల్ అధికారులు కేపీ ఉల్లి, మినుము, పసుపు, వరి ఇతర పంటలపై రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. అలాగే కోరమండల్ కంపెనీవారు నూతనంగా బెనోఫిట్,ప్రచుండ వంటి పురుగుమందులను బ్రోచర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశిరెడ్డి నాయన ట్రేడర్స్ డీలర్ పల్లె నాగిరెడ్డి, కోరమండల్ సిబ్బంది యం. వంశీ శ్రీధర్ , రమేష్ రెడ్డి, చక్రవర్తి, చిన్న సింగన పల్లె, పెద్ద సింగన పల్లె, మదిరేపల్లె, చల్లబసాయపల్లె, గొల్లపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం ధయాన్ ఖాన్ పల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు అమ్మసేవా ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల సమర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎ.వి. సుజాత మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం తన బాల్యంలో పేపర్ బాయ్ గా పనిచేస్తూ బాగా కష్టపడి చదివి మొదట శాస్త్రవేత్తగాను తదుపరి భారత ప్రథమ పౌరుడు రాష్ట్రపతి పదవి అలంకరించి దేశానికి ఎన్నో రకాలుగా సేవలందించారు. కలాం సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం "భారతరత్న" తో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలను అందించారు. ఐక్యరాజ్యసమితి అబ్దుల్ కలాం జయంతి అక్టోబర్ 15వ తేదీని "ప్రపంచ విద్యార్థుల దినోత్సవం" గా ప్రకటించిందన్నారు. కావున కలాం ను స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధా పరిమళ, వాగ్గాడం శివశంకర్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ దినోత్సవం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని మదర్ థెరిసా ఫౌండేషన్ మరియు బ్లెస్డ్ బ్రయాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ స్కూల్, ఉర్దూ పాఠశాల, ఓ ఎల్ ఎఫ్ బాలికోన్నత పాఠశాల యందు ఒక్కో పాఠశాలకు 40 హ్యాండ్ వాష్ బాటిల్స్ అందజేశారు. మరియు పోరుమామిళ్ల పట్టణంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బాటసారులకు బాటిల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, గిరి ప్రణీత్ రెడ్డి, డాక్టర్ అమితారెడ్డి, ప్రజ్వల రెడ్డి, మండల ఎంపీపీ సి భాష, తులసి సురేష్ బాబు, వార్డ్ నెంబర్ మనీ, కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి, ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ఆరోగ్య రాణి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి సదన్‌ను ఆకస్మిక తనిఖీ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలో సొసైటీ ఫర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శక్తి సదన్ ను మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమాదేవి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. మహిళలకు టైలరింగ్‌తోపాటు అల్లికలు, ఎంబ్రాయిడింగ్‌లో ఇస్తున్న శిక్షణను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. శిక్షణలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని ఈసందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలకు సూచించారు.

## గుంతల మయంగా మారిన పోరుమామిళ్ల- అమరావతి రహదారి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం కాలవ కట్ట గ్రామ సమీపం వద్ద అమరావతికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారి అధ్వాన్న స్థితికి చేరింది. ఈ రహదారి గుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతినిత్యం వెళుతూ ఉంటారు. ఈ సమస్య చాలా రోజుల నుండి ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం వల్ల అధిక సంఖ్యలో ప్రమాదాలు జరిగి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఈ గుంతలను పూడ్చి శాశ్వత పరిష్కారం చూపుతారని ప్రజలు ఆశిస్తున్నారు.

# అబ్దుల్ కలాం గారిని స్ఫూర్తిగా తీసుకోండి: డా. కె. చంద్ర ఓబుల్ రెడ్డి




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** భారత రత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏ.పి.జే. అబ్దుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా కె.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో "24 గంటల హ్యాకాథాన్"ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, అబ్దుల్ కలాం అనుసరణీయమైన మహానీయుడు అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు."అగ్ని క్షిపణి" వంటి ప్రాజెక్టులను విజయవంతంగా అభివృద్ధి చేసిన కలాం దేశ రక్షణను బలపరిచారని గుర్తు చేశారు. ఈ హ్యాకాథాన్ విద్యార్థినుల జ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదం చేస్తుందని వివరించారు.కార్యక్రమానికి ముందు డా. అబ్దుల్ కలాం చిత్ర పటానికి పుష్పాంజలులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ రత్నమ్మ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు దక్కే అవకాశం ఉందని తెలిపారు. కరస్పాండెంట్ రాజేశ్వరి హ్యాకాథాన్‌లో పాల్గొన్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన దామరాజు సాయి సతీష్ మాట్లాడుతూ, "ఒక వస్తువు విలువ దాని స్థితిని బట్టి మారుతుంది. అలాగే మన మెదడులో ఉన్న జ్ఞానం మన విలువను నిర్ణయిస్తుంది" అన్నారు. ఈ హ్యాకాథాన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ డా. టి. నాగేశ్వర్ ప్రసాద్ పాల్గొంటూ, కలాం గారి జీవితం విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శకం అని ప్రశంసించారు.కార్యక్రమాన్ని సమన్వయకర్తలు డా. లక్ష్మి నారాయణ, సుధాకర్ నిర్వహించారు. ఈ హ్యాకాథాన్ నేటి ఉదయం ప్రారంభమై రేపు ఉదయం 10 గంటల వరకు నిరవధికంగా కొనసాగనుంది. కార్యక్రమం మధుప్రియ వందన సమర్పణతో ముగిసింది

## పిహెచ్సి ఆధ్వర్యంలో బేటి బాచావో బేటి పడావో

**– లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం – డిహెచ్ఇఓ షఫిఉన్నిషా**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మండలంలోని తాళ్లపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బేటి బాచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్(డిహెచ్ఇఓ) షఫిఉన్నిషా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, బాలికల మనుగడే దేశ ప్రగతికి మూలం అన్నారు. ఆడ పిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అని వివరించారు. అలాగే ఆడ శిశువుల సంఖ్య పెంచడమే బేటి బాచావో బేటి పడావో ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బసవయ్య, ఏఎన్ఎం నాగ జ్యోతి, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చేతుల శుభ్రత ఆరోగ్యానికి చిహ్నం

**డిహెచ్ఇఓ షఫిఉన్నిషా**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రెండు చేతుల శుభ్రత ఆరోగ్యానికి చిహ్నం అని తాళ్లపల్లి పిహెచ్సి డిహెచ్ఇఓ షఫిఉన్నిషా వెల్లడించారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకు రెండు చేతులను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల 50 శాతం వ్యాధులు నివారించవచ్చని సూచించారు. భోజనం ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత సబ్బుతో శుభ్రపరచు కోవాలన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవ చేసే ముందు, తరువాత శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాం జనేయులు, ఫిజికల్ డైరెక్టర్ జయప్రద, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## 300 పుస్తకాలు రెడ్డి సేవాసమితికి బహూకరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో అదనంగా ఉన్న 300 పుస్తకాలను యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు కలసి కడప రెడ్డి సేవాసమితిలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయం కోసం రెడ్డి సేవాసమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, సభ్యులు మద్దిక సుబ్బారెడ్డి, మాచిరాజు రమణయ్యలకు బుధవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బహూకరించారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ పరిశోధన కేంద్రం బహూకరించిన గ్రంథాల్లో డా.దాశరథి రంగాచార్య రచించిన నాలుగు వేదాల సెట్, ఉపనిషత్ కల్పతరువు, ఉపనిషత్ రత్నాకరం, బ్రహ్మవైవర్త పురాణం, శివపురాణం, శ్రీవేంకటేశ్వర వైభవం, ఏకాదశీ మాహాత్మ్య వ్రతకథలు, ఉత్తర హరివంశం, శ్రీమద్భాగవతం, శ్రీరామకృష్ణ పరమహంస, వందేళ్ళ తెలుగు కథ, భారతీ వరివస్య, కథాసాగర్, ఉత్తరాంధ్ర కథలు, ఆచారాలు : శాస్త్రీయత, గుంటూరు కథలు, సాహితీ సుషమ, ద్వైవంతో సహజీవనం, కొడవటిగంటి కుటుంబరావు కథలు లాంటి పలు గ్రంథాలున్నాయన్నారు. కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## అబ్దుల్ కలాం అడుగుజాడలు మనకు స్ఫూర్తిదాయకం

**వై.వి.యు వి.సి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**



**పెండ్లిమర్రి, వై వి యు మేజర్‌న్యూస్ :** భారతదేశం అత్యంత ఆరాధించబడే శాస్త్రవేత్త,, విద్యావేత్త,, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడవాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు.ఈనెల 15 వ తేదీ అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకొని వై.వీ.యూ..లోని ఏపీజే అబ్దుల్ కలాం భవనంలో ఆయన చిత్రపటానికి వి.సి ఆచార్య రాజశేఖర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతరం మాట్లాడుతూ అబ్దుల్ కలాం పరిశోధన పటిమను ఆదర్శ భావాలను ప్రతి వై వి యు లోని పరిశోధకుడు అంది పుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వై, వి. యు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య టి శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ టి లక్ష్మీప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కే.. ఎస్. వి. కృష్ణారావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్డయ్య, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ ఉర్దూ పాఠశాలలో పరిశుభ్రతను అలవర్చుకోవడం ఎంతో అవసరమని, విద్యార్థులు శారీరక పరిశుభ్రతలో భాగంగా చేతులు శుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి అని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మహమ్మద్ మునీమ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహమ్మద్ మునీమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన మహమ్మద్ మునీమ్, "చేతుల శుభ్రత అనేక రకాల రోగాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విద్యార్థులు సబ్బుతో చేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు," అని అన్నారు. చేతులను శుభ్రం చేయడం ఎలా అనే దాని పై విద్యార్థులకు ప్రాథమికంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి నేతృత్వంలో జరిగింది. ఉపాధ్యాయులు సత్తార్, సతీష్, ఖదీర్, షాహీన్, రామకృష్ణం రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కడప జిజిహెచ్‌లో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనుల పర్యవేక్షణ



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి.జి.హెచ్) పరిధిలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ భవనం పనులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ రాజేశ్వరి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు సూచించారు.రోగుల భద్రత,సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.వైద్య సదుపాయాల విస్తరణతో రాబోయే రోజుల్లో రిమ్స్ ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడతాయని అధికారులు తెలిపారు.

## నాగసానిపల్లె ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో డి.టి.ఎఫ్.టీ బృందం తనిఖీలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని నాగసానిపల్లె గ్రామంలో గల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో జిల్లా టాస్క్ ఫోర్స్ (డి.టి.ఎఫ్.టీ) బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డి.పి.ఎం.ఓ నాగ శశి భూషణ్, ఎస్.ఓ రమేష్ రెడ్డి, డి.పి.ఓ కుమార్ నారాయణ పాల్గొన్నారు.తనిఖీ సందర్భంగా వారు పాఠశాలలు, గర్భిణీ స్త్రీలు, యుక్తవయస్కురాళ్ల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి, తగిన మందులు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. ప్రవీణ్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం, ఆశా నోడల్ ఆఫీసర్ అరుణ కుమారి, సూపర్వైజర్లు శోభన్ బాబు, కృష్ణ ప్రియా, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


# సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదు

### లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** సమస్యకు ఆత్మహత్య ఏమాత్రం పరిష్కారం కాదని, ప్రతి సమస్యకు ఓర్పుతో స్నేహితులతో చర్చిస్తే పరిష్కారం తప్పక లభిస్తుందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ నగరానికి చెందిన భార్య, భర్త రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవ డంతోపాటు అన్యం పుణ్యం తెలియని చిన్నారిని వారి వెంట తీసుకెళ్లడం తనను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తపరిచారు. గుండెపోటుతో మృతుడి తల్లి మరణించడం మనసును కలిచి వేసిందన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకూడదని, వినకూడదని తాను భావిస్తున్నానని అన్నారు. ఎంతటి కష్టం వచ్చినా, ఆర్థిక నష్టం వచ్చినా, పరీక్ష తప్పి నాననీ,ఇటువంటి దారులు ఎంచుకోవడం వల్ల వారి కుటుంబాలు ఆ బాధల నుండి తేరుకోలేవన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# జనసేన ఆధ్వర్యంలో ఏపిజె కలాం జయంతి

### - జనసేన నేత దాసరి రవిశంకర్




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న డా.ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం వేంపల్లెలోని జనసేన నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశ 11వ రాష్ట్రపతిగా పని చేశారని, క్షిపణి, అణ్వాయుధాన్ని అభివృద్ధి పరిచేందుకు విశేష పాత్ర పోషించారన్నారు. ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, గోవర్ధన్, రామలక్ష్మమ్మ, ఆంజనేయులు, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిజె కలాం జీవితం ఆదర్శనీయం

### - ఘనంగా 94వ జయంతి వేడుకలు

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మాజీ రాష్ట్రపతి, భారతరత్న, క్షిపణి పితామహుడు డా.ఏపిజె అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే ఒక విలక్షణమైన, విశిష్టమైన నాయకుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. స్వయం కృషి, స్వీయ ప్రతిభతో సామాన్యుడు, అసామాన్యుడు కాగలరని ఆయన నిరూపించారన్నారు. కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన సందేశం తారక మంత్రంగా పని చేసిందన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు.

# మహిళా బద్రతపై శక్తి యాప్ వరం

### - పులివెందుల సీఐ సీతారామిరెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మహిళల బద్రతపై ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ ఒక వరం లాంటిదని పులివెందుల సీఐ సీతారామిరెడ్డి అన్నారు. పిఎం ఉచ్చతర శిక్ష అభియాన్ కింద బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో కలిగే విభిన్న రకాల సాంకేతిక మార్పుల ద్వారా వచ్చే దుష్ప్రభావాలను ఏ విధంగా ఎదుర్కొనేందుకు శక్తి యాప్ దోహద పడుతుందన్నారు. వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే సంక్లిష్ట సమస్యలను అధిగమించేందుకు శక్తి యాప్ ఒక రక్షక భటుడిగా సహాయ పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ శక్తి యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎం ఉచ్చతర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ డా.సతీష్, అధ్యాపకులు డా.గంగాధర్, సుధాకర్, నాగలక్ష్మిదేవి, అరవింద్, షఫివుద్దీన్, కిరణ్మయి, మల్లేశ్వరమ్మ, శ్రీకాంత్ రెడ్డి, కేశమ్మ, వినోద్, పిడి తేజేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం ప్రారంభం

### - కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఘనంగా పోస్టర్ ఆవిష్కరించిన వైసిపి నాయకులు

### - మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోటీ సంతకాల ఉద్యమమును మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రాఘురామిరెడ్డి ప్రారంభించారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో వైసీపీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు వైద్య,విద్య పేదోడికి వైద్య సేవలు దూరం చేసేందుకు కూటమి సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా పేదల కు ఉచిత విద్య,వైద్యం అందించాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. మాజీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10 నుంచి నవంబర్ 22వ తేదీ వరకు మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణపై పలు నిరసన కార్యక్ర మాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో నిర్మించిన 17మెడికల్ కాలేజీలు వాటిలో 5 మెడికల్ కాలేజీలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తైయి, ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా మారిన ఈ ఇప్పటి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్న తరుణంలో వాటికీ వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి సంతకాలతో గవర్నర్ గారిని కలవాలని ఉద్దేశంతో వైసిపి రాష్ట్ర కమిటీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ చేపట్టిందన్నారు. అనంతరంసంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి,కోగటం వీరారెడ్డి, చెంద్రాయుడు, రాజగోపాల్ రెడ్డి,యేమిరెడ్డి చంద్ర ఓబుళరెడ్డి, పల్లె రామయ్య,తుమ్మల మస్తాన్ రెడ్డి, బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి, ఓబుళ కొండారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పి. రమణయ్య నాయుడు,చిరాకి మహబూబ్ బాషా, తుమ్మల చిన్నా, కిరణ్ కుమార్ రెడ్డి,కడ్డీల నాగరాజు,దుర్గం శివ నాగేంద్ర, జెస్టాది రవి కుమార్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుమ్మరాంపల్లెలో వైద్య శిబిరం

### జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ : ఖాజా మౌనద్దీన్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుమ్మరాంపల్లె లో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ : ఖాజా మౌనద్దీన్ వైద్య శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో అక్కడ జరుగుతున్న లార్వా సర్వే, ఫీవర్ సర్వే తనిఖీ చేసి ఏమైనా జ్వరాలు ఉన్నాయా అని ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ : ఖాజా మౌనద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి కావున జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశం ఉన్నది. కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని ఎవరికైనా జ్వరం వచ్చి నట్లయితే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు పులివెందుల గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మాత్రమే చేస్తారని, ఎవ్వరు కూడా ఆర్.ఎమ్.పి ల వద్దకు వెళ్లవద్దు అని డాక్టర్:ఖాజా మౌనద్దీన్ అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలి అని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, సినియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్ వైజర్ విజయలక్ష్మి, సి.హెచ్.ఓ .యమున,ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, ఆశా కార్యకర్తలు అమరావతి, ఈశ్వరీ, సరోజ, వెంకటలక్షుమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు ఈకేవైసి తప్పనిసరి

### - ఎంపిడిఓ కుళాయమ్మ

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీలు తప్పనిసరి ఈకేవైసి చేయించుకోవాలని ఎంపిడిఓ కుళాయమ్మ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయా గ్రామ పంచాయతీకి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా ఈకేవైసి చేయించు కోవాలని, మండల వ్యాప్తంగా 8558 మంది ఉపాధి కూలీలు ఉన్నారన్నారు. వీరిలో 4583 మందికి ఈకేవైసి పూర్తి చేశామన్నారు. మిగిలిన వారు కూడా తమ గ్రామ పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్ తో ఈ కేవైసి చేయించుకోవాలని సూచించారు. వేంపల్లె పంచాయతీలో దాదాపు 2586 ఉపాధి హామీ కూలీలు ఉన్నా రని, స్థానిక ఉపాధి కార్యాలయం నందు ఈకేవైసి చేయించు కోవాలన్నారు.

# శాంతి యుత పాదయాత్రను విజయవంతం చేయండి

### ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘం అధ్యక్షుడు ఇమామ్ భాష



**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వాతం త్ర్యము వచ్చి75 సంవత్సరం పూర్తి కావ స్తున్నా ఇప్పటికీ మన ముస్లిం సమాజానికి న్యాయం జరగలేదు దామాషా ప్రకారం మన జనాభా లెక్కల ప్రకారం రాజ్యాంగ ప్రకారం మనకు రావాల్సిన రిజర్వేషన్లు కల్పించకపోగ రాష్ట్ర బడ్జెట్లో కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు కూడా సడలింపులు జరిగిపోతున్నాయి కేటాయించిన బడ్జెట్ కూడా సకాలంలో అందడం లేదు దీనికి కారణం ముస్లింలు రాజకీయ రాజ్యాంగం పదవుల్లో లేకపోవడం చట్టాలు చేసే పార్లమెంటులో రాజ్యసభలో శాసనసభలో శాసనమండలిలో జిల్లా పరిషత్ లో ముస్లిం సమాజం రాజకీయ పదవుల్లో లేకపోవడం వలన అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం సమాజానికి అన్యాయానికి గురిచేస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి మనకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకుందాం! రాజకీయ పోరాటంతో," శాంతి యుత పాదయాత్రలతో" మన హక్కులు సాధనకై రండి కదలిరండి,1932 , పూనా ఒడంబడిక ఒప్పందం ప్రకారం రావాల్సిన రిజర్వేషన్లు,సఛార్ రంగనాథ్ మిశ్రా కమిషన్ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి సమర్పించింది , కాని ప్రభుత్వాలు కల్పించాల్సిన రిజర్వేషన్లు కల్పించకపోగ ఈ కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో ముస్లిం సమాజం బలి అవుతున్నది దామాషా ప్రకారం రాజ్యాంగ కల్పించిన హక్కు మన ముస్లిం రిజర్వేషన్ చట్టం ప్రకారం రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకుందాం ఓ ముస్లిం సోదరులారా ముస్లిం సమాజమా మేలుకోండి శాంతి యుతంగా పోరాటం చేద్దాం పోరాడి తెచ్చుకుందాం. ఈనెల 22 మరియు 23 తేదీలలో పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామం నుండి నిర్వహించే శాంతియుత పాదయాత్రలో, సి పి ఐ పార్టీ, సి పి యం పార్టీ, మిత్ర పక్షా పార్టీలు టిడిపి,వైసిపి, మైనారిటీ నాయకులు ముస్లిం ప్రజా సంఘాల ప్రతినిధులు మద్దతుతో, అశేష ప్రజానీకం కలుసుకోని నీరాజనాలు పట్టాలని అటు కేంద్రంలో పెద్దలకు ఇటు రాష్ట్ర పెద్దలకు ముస్లింల రాజకీయ రిజర్వేషన్లు ధ్వనులు వినపడే విధంగా జనవాహిని పాల్గొని ఈ యొక్క పాదయాత్ర విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు ఇమామ్ భాష కోరారు.

# జ్ఞాన సము పార్జనలో నిపుణుల సలహాలు చాలా విలువైనవి

## వీ..సీ. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్.

పెండ్లిమర్రి, వై.వి.యూ. మేజర్‌న్యూస్ : నిపుణుల అందించే జ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్( ఐ క్యు ఏసి) ఆధ్వర్యంలో బి.డి బయో సైన్స్ ఇండియా సహకారంతో. “ఫ్లో సైటో మెట్రీ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ((సెల్ ఉపరితలం మరియు కణాంతర అణువుల వ్యక్తీకరణను విశ్లేషించటానికి విస్తృతంగా వ్యవస్థీకరించే లేజర్ ఆధార పద్ధతి)) అనే అంశంపై ఒకరోజు సదస్సు బుధవారం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ సదస్సును ప్రారంభించి నిపుణులను అభినందించారు. సెమినార్‌లో బి.డి బయోసైన్స్ సంస్థ సీనియర్ అప్లికేషన్ స్పెషలిస్ట్ కె. కరుణ కుమార్ “ఫ్లో సైటోమెట్రీ సాంకేతికత – దాని అనేక అనువర్తనాల పై ఉపన్యశించారు. పరిశోధన, శాస్త్రీయ అవగాహన పెంపొందించే దిశగా సెమినార్ కొనసాగింది. ఈ సెమినార్ ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు అధ్యాపకులు ఇమ్యూనాలజీ, క్యాన్సర్ బయాలజీ, సూక్ష్మజీవుల గుర్తింపు వంటి రంగాలలో ఫ్లో సైటోమెట్రీ ఉపయోగాలపై విలువైన జ్ఞానాన్ని




పొందారు. జనెటిక్స్ అండ్ జినోమిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. దక్షాయణి, ఇంటర్నల్ క్వాలిటీ సెల్( ఐ క్యు ఏసి) డైరెక్టర్ డాక్టర్ ఎల్. సుబ్రహ్మణ్య శర్మ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. 225 మంది సెమినార్ లో రిజిస్టర్ చేసుకున్నారని వారు తెలిపారు. ఇందులో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్ల పరిశీలించిన ఎమ్మెల్సీ



పులివెందుల మేజర్‌న్యూస్ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని మోదీ , సీఎం చంద్రబాబు పర్యటన – ఏర్పాట్లను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు. వాటిలో భాగంగా సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించనున్న నేపథ్యంలో, ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు ఎమ్మెల్సీ బీద రావిచంద్రతో కలిసి సభా వేదిక మరియు బహిరంగ సభా వేదిక వద్ద జరుగుతున్న పనులను క్షుణ్ణంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఐసిఎస్ఈ జిమ్నాస్టిక్ జాతీయస్థాయి పోటీల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల విజయ దుందుభి



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలోని తుముకూరు ఎంజి స్టేడియంలో నిర్వహించిన ఐసీ ఎస్ఈ జిమ్నాస్టిక్ జాతీయ స్థాయి పోటీల్లో కడప లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విశేషమైన ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధిం చారని సింగ్ ఆనందం వ్యక్తం చేశారు. అండర్ 19 ఏరోబిక్స్ మెన్ పెయిర్ విభాగంలో రజత పతకాలు గెలుచు కోగా, బాలికలు కాంస్య పతకాలు సాధించిన విజేతల రోహన్ రజత పతకం, మోహనీష్ రజత పతకం, మేధా కాంస్య పతకం,వైష్ణవి కాంస్య పతకం, నిర్వికా కాంస్య పతకం అదే విధంగా రోహన్, మోహనేష్ ఎస్జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ ఘనవిజయాన్ని పురస్కరి ంచుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమిత్ సింగ్ మాట్లాడుతూ ఈ గెలుపు విద్యార్థుల భవితకు బంగారు బాట అని నొక్కి వక్కాణించారు. ఉప ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, రిజిస్టర్ రహమతుల్లా, ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులకు శుభాభినం దనలు తెలియజేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీ వైద్యులు. డి వై ఎఫ్ ఐ


కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : జిల్లా లో ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీ వైద్యులు చెలగాటం ఆడుతున్నారని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై విద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం. చిన్ని,వీరనాల శివకుమార్ లు తెలిపారు. బుధవారం నాడు కడప లో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్యూటీ డీ.ఎం అండ్ హెచ్.ఓ ఉమా మహేశ్వరరావు గారికి డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో కడప,బద్వేలు, ప్రొద్దుటూరు,జమ్మలమడుగు,వేంపల్లి, వెల్లటూరు,పెండ్లిమర్రి, పోరుమామిళ్ళ, పాంతాలలో విచ్చలవిడిగా ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల ఏర్పాటు అయ్యాయి అన్నారు. కూరగాయల మార్కెట్ లాగా ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల ఏర్పాటు చేసుకొని ఎంబీబీఎస్ డాక్టర్ల లాగా వైద్యం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వైద్యం చేస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని కానీ ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళ్లు వంటివి చేస్తున్నారని అన్నారు. తక్కువ ఖర్చు అవుతుందని పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల వద్దకు వెళితే డయాగ్నొస్టిక్ సెంటర్ల వద్ద కమిషన్ పెట్టుకుని రక్తపరీక్షలు ఇతర వంటివి వాటికి అవసరం లేకున్నా రెఫెర్ చేస్తున్నారని అన్నారు. డాక్టర్లలాగా ప్రిస్క్రిప్షన్ రాసి మళ్ళీ కమీషన్ కు మందుల షాపుకు పంపిస్తున్నారని అన్నారు. ఫార్మాసిస్టులు వుండరు,లైసెన్సు ఉండదు కానీ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వెళుతున్నారని అన్నారు. తర్వాత మళ్ళీ క్లినిక్ లు నడుపుతున్నారని అన్నారు. అందుకు ఉదాహరణనే వేంపల్లి, వెల్లటూరు,జమ్మలమడుగు,బద్వేలులో




జరిగిన సంఘటనలే అన్నారు. ఎదేచ్చగా బహిరంగంగా వైద్యం చేస్తున్నా విద్యా ఆరోగ్య శాఖ అధికారులకు కబడటం లేదన్నారు. దీనిని బట్టి చూస్తే ఆర్ఎంపీ క్లినిక్ ల వద్ద ముడుపులు అందుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. మళ్ళీ ఆర్ఎంపీ క్లినిక్ నడిపే వారే ఆరోపణలు చేసిన,కంప్లైంట్ చేసిన బెదిరింపులకు పాల్పడుతున్నాయని మరికొందరు కులం ప్రస్తావన తెస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ సెంటర్ల పై తనిఖీలు నిర్వహించి నిర్వహుకుల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలి

## పేదల కోసం పోరాడితే మా మీదనే కేసులు పెడతారా? తేనేటి విందుతో ముగిసిన మూడవరోజు నిరాహార దీక్షలు



కాశి నాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద చివరి రోజు కార్యక్రమాన్ని జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి నారాయణ ,కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు వెంబడి. పోలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదల పక్షాన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ మాట్లాడుతూ, నాయన పల్లి ,అక్కే0గుండ్ల, సావిశెట్టి పల్లె, వరికుంట, బాలాయిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను, మరియు ఆకుల నారాయణ పల్లె వద్ద ఉన్న 2227 సర్వే నెంబర్ కొండ పోరంబోకు 307 ఎకరాలు భూమిఉంది . ఇందులో 50, లేక 60 మంది 10 లక్షల వరకు ఖర్చు పెట్టి సదును చేసుకుని పంటలు పండించుకుంటున్న, రైతుల పక్షాన 15 సంవత్సరం ల నుండి భూములు ఇప్పించేందుకే ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. అందుకు తాసిల్దార్ స్పందిస్తూ భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ జరుగుతుందని అన్నారు. అలాగే ఆకుల నారాయణ పల్లె 2227 సర్వే నెంబర్ ఆర్ఎస్ఆర్ ప్రకారం కొండ పోరంబోకు . ఈ విషయంపై ఆర్డీవోదృష్టి కి తీసుకుని వెళ్లమ న్నారు. తదుపరి ఆర్.డి.ఓ.వారి ఆదేశాల మేరకు కొండ కింద ఉన్న భూములను రీ సర్వే చేయించి అర్హత కలిగినవారికి భూములను కేటాయిస్తామని ఆయన అన్నారు. అలాగే పేదల పక్షాన పోరాడిన వారిపై ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, వరి కుంట్ల బాబు, రాజశేఖర్ , బాలజోజీ, సత్యరాజ్, అభిషేక్, అజయ్, మరియమ్మ,స్మైలీ, సారమ్మ, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ చర్చలతోనే ముగిసిన సర్వసభ్య సమావేశం



ఖాజీపేట మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాధారణంగా సాగింది. సమావేశానికి ఎంపీపీ అబూబకర్ సిద్ధిక్, రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పీ. రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. అయితే ప్రజాప్రతినిధులు పంచాయతీల్లో ఎదురవుతున్న సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు సక్రమంగా జరుగడం లేదని, మండల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసీకెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రవీంద్రారెడ్డి, అగ్రహారం సొసైటీ చైర్మన్ హరినాథ్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డిలు పలు సమస్యలపై అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. రావులపల్లె పంచాయతీలోని రైతులకు ఈ-క్రాప్ నమోదు చేయకపోవడంపై ఎంపీటీసీ కనపర్తి సుబ్బారెడ్డి అధికారులను ప్రశ్నిస్తూ మండిపడ్డారు. వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడాన్ని ప్రజాప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమణమ్మ,మండల వ్యవసాయ అధికారి నాగార్చున, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శైలజ, ఏవో రమణ, ఉపాధి హామీ ఏపీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ కృష్ణ ప్రసాద్, ఐసిడీఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- జగన్మోహన్ రెడ్డి పరిపాలన ప్రజలకు మేలు చేసిన నిజమైన ప్రజా పాలన - కూటమి ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోంది

- వైఎస్సార్సీపీకి అహర్నిశలు పనిచేస్తానంటున్న - కాశీభట్ల సాయినాథ్ శర్మ

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఇసి) సభ్యులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు, పులివెందులలోని వైఎస్సార్సీపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ ఆయనను ఆత్మీయంగా అభినందించి, కొత్త బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సాయినాథ్ శర్మ, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు మరచిపోలేనివని తెలిపారు, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అభివృద్ధి పనులు స్తంభించిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు, జగన్ ప్రభుత్వమే నిజమైన ప్రజాప్రభుత్వం పేదల ఆకాంక్షలకు, మహిళల భద్రతకు, విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి అయిన నాయకుడు జగనన్న, కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వారి స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను మోసం చేస్తోంది అని విమర్శించారు, తన నియామకానికి తోడ్పడిన మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర



వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, కడప జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, తనకు అందిన బాధ్యతను సమర్థంగా నెరవేర్చేందుకు వాయిదా లేకుండా పని చేస్తానని తెలిపారు,కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పాస్టర్ విద్యాసాగర్‌ను సన్మానించిన టిడిపి నేతలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం డి. అగ్రహారం గ్రామంలో ఆర్‌సి యం సంస్థకు నూతన పాస్టర్‌గా ఎన్నికైన విద్యాసాగర్‌ను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల యువనేత కానాల మల్లికార్జున రెడ్డి కలిసి పాస్టర్‌కు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "దేవుని సేవ చేయడం గొప్ప పుణ్యం. ప్రజల ఆశీస్సులతో బాధ్యతలు స్వీకరించిన విద్యాసాగర్ పాస్టర్ సమాజంలో ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలని మా ఆకాంక్ష. టీడీపీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు అండగా ఉంటుంది" అని తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన తెలుగుదేశం నాయకులను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల సుధాకర్, నాగయ్య, మస్తాన్, పెరుగు వీరయ్య , రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, గంగన్న, దాసు, కర్రె ఓబయ్య, భాస్కర్, గొల్లపల్లె ఓబయ్య, పాల్గొన్నారు.

## కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఎస్టీయు ఆధ్వర్యంలో సన్మానం




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విధుల్లో చేరిన నూతన పాఠశాల సహాయకులు బి.స్వర్ణలక్ష్మీ (తెలుగు) ఎస్.రవీంద్రరెడ్డి (గణితం) (2025 డి ఎస్ సి ఉపాధ్యాయులు) లకు స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ ఆధ్వర్యంలో సర్వీస్ ఫైల్ లు,సర్వీస్ రిజిస్టర్ లను అందజేసి శాలువాతో సన్మానం చేసారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎం డి ఇలియాస్ అహమ్మద్, ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు తమ వృత్తిలో నిక్కచ్చిగా ఉంటూ విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల పురోభివృద్ధికి తోడ్పడాలని, విద్యార్థులు నూతన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని హార్డ్ వర్క్ చేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థితికి చేరాలని, విద్యా ,ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం లో రాష్ట్రోపాధ్యాయ సంఘం ముందు ంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు కె.ఆనందరావు,మూడే సురేంద్రనాయక్,కేసీ స్వర్ణలత ,మాధవీ లత, రాజేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు తవ్వా ఓబులరెడ్డి, ఎస్. వెంకటేష్ , జి.పద్మనాభయ్య, ఎ.శ్రీనివాసులు,పద్మజ,నీరజ,రమాదేవి,లక్ష్మి నారాయణమ్మ,సునీత,సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్‌కు సన్మానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంల శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ గా నియమితులైన హేమావతి ని ఘనంగా సన్మానించారు.కడప శంకరాపురం నివాసి అయిన ట్రాన్స్ ఫారమ్ శీను సతీమణి పెనగలూరు హేమావతి ని కడప జిల్లా అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు పిడతల గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సంఘం తరుపున సత్కారం జరిగింది. హేమావతి గత 40 సంవత్సరాలగా టిడిపిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఎంపీటీసీగా మాజీ కార్పొరేటర్ గా సేవలందించారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు బ్రాహ్మణపల్లి చంద్రమౌళి శర్మ, శ్రీధర శర్మ, అజెయ్ శర్మ,సొట్టు సాంబ మూర్తి, బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రసాద్ రావు, మాజీ కార్పొరేటర్ సురేష్ బాబు, జగదీష్ శర్మ ఫాల్గొన్నారు. ఆమెకు శాలువా కప్పి పూల మాలతో సత్కరించి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త పైప్ లైన్ ఏర్పాటుకు సర్వే

- భవిష్యత్ లో ఇబ్బంది తల్లెత్తకుండా ప్రణాళిక చేయాలి

- టిడిపి కన్వీనర్ రామమునిరెడ్టి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** తాగునీటి కొత్త పైప్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు సర్వే నిర్వహించారు. బుధవారం ఆర్డబ్ల్యుఎస్ డీఇ సాలన్, పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, మెగా సంస్థ ప్రతినిధులతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్టి ఆయా ప్రాంతాల్లో సర్వే చేశారు. ప్రజలకు అనుకూలమైన విధంగా కొత్త పైప్ లైన్ కి చర్యలు చేపట్టాలని అధికారులను కన్వీనర్ సూచించారు. భవిష్యత్ లో కూడా ఇబ్బంది తల్లెత్తకుండా పూర్తి ప్రణాళికలతో వేయాలన్నారు. మెగా సంస్థ ద్వారా ప్రతి ఇంటికి నీటి కుళాయి కనెక్షన్, కొత్త పైప్ లైన్ కోసం పంచాయతీ అధికారులు, సిబ్బంది సహకరించాలని ఆర్డబ్ల్యుఎస్ డీఇ సాలన్ కోరారు. రోడ్డుకు ఇరువైపులా పైప్ లైన్ ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బంది ఉండదన్నారు. పనులు త్వరితగతిన చేపట్టేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డీఇ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఏఇ దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గుణకణపల్లి లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించిన ఎస్ఐ అనిల్ కుమార్

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో గునకనపల్లి గ్రామంలో ఎంపలాకు సుంకన్న బెల్టు షాపు పెట్టి అక్రమ మద్యం అమ్ముతుండగా ఎస్సై అనిల్ కుమార్ వారి సిబ్బందితో కలిసి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి ఎంపలాకు సుంకన్న బెల్ట్ షాపు వద్ద ఎనిమిది మందు బాటిల్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా ఎక్కడ బెల్ట్ షాపులు ఉన్న ఏ గ్రామంలో నైనా గ్యాంబ్లింగ్ ఆడుతున్న మట్కా లాంటివి ఎక్కడ దొరికిన మందుబాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగిన అలాంటి వారిపై కఠినంగా శిక్షించి రిమాండ్ కు పంపుతామని ఆయన హెచ్చరించారు.

## టపాసుల విక్రయదారులకు సూచనలు చేసిన టూ టౌన్ సిఐ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక మోడంపల్లి బైపాస్ రోడ్డు లోని ఫైర్ క్రాకర్స్ షాపు యజమానులతో టూ టౌన్ సిఐ సదాశివయ్య బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టపాసుల దుకాణాలలో మంటలను ఆర్పే యంత్రాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు మంటలు చెలరేగకుండా అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్రపతి డాక్టర్. అబ్దుల్ కలాం ఆశయం కోసం నిరంతరం కృషి చేద్దాం

### జె.వి.వి జిల్లా కార్యదర్శి ఖాసీంవల్లి.

కాశినాయన మేజర్‌న్యూస్ : భారతదేశంలో వైజ్ఞానిక రంగంలో తుదిశ్వాస వరకు భరత మాత సేవలో తరించి, యువత భవిత కోసం పరితపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి, డాక్టర్. ఎ.పి.జె. అబ్దుల్ కలాం. ఆయన ఆశయాల సాధనకు విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాసీం వల్లి అన్నారు. బుధవారం మండలంలో నిబాలాయ పల్లె ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతిని ప్రధానోపాధ్యాయులు పల్లా, దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా ఖాసీంవల్లి మాట్లాడుతూ పేదరికంపై యుద్ధానికి చదువొక్కటే ఆయుధమన్నారు.దీనికి కలాం జీవితమే ఒక చక్కని ఉదాహరణ,భారత దేశ అభివృద్ధి యువత సృజనాత్మకత, ధైర్యంపై ఆధారపడి ఉంటుందని కలాం విశ్వపించేవారన్నారు. కలాం బోధనలే నేటి యువతకు ఆదర్శ మన్నారు. కావున నేటి విద్యార్థులు ఆయన మార్గంలో పయనించాలని సూచించారు.తర్వాత ఖాసీం వల్లి పిల్లలకు



నోటు పుస్తకాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా దస్తగిరి బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేట్ అధికారి బి. వెంగయ్య




బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ : లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేట్ అధికారి బి వెంగయ్య తెలిపారు. బద్వేల్ మండలంలోని అనంతరాజపురంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్లో మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సిఆర్‌పి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తి స్పృహ కోల్పోతే ఏ విధంగా రక్షించాలో సిహెచ్ఓ శిరీష డెమోన్స్ట్రేషన్ చేసి చూపించడం జరిగింది. ఈ వృత్తిని అంకితభావంతో పని చేస్తామని విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమన్నారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలువేయించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీరామయ్యలు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. లార్వాను నిరోధించడం వలన దోమను అరికట్టవచ్చునన్నారు. ప్రతిరోజు లార్వా పై ఇంటింటి సర్వే చేస్తున్నామన్నారు. వారికి శుభ్రతపై అవగాహన కల్పిస్తూ జ్వరాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అబెట్, బ్లీచింగ్ చల్లిస్తూ నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్నామన్నారు పాఠశాలలో విద్యార్థులకు పెట్టే భోజనాలను పరిశీలించి శుభ్రత పై సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామ్మోహన్, మౌనిక లక్ష్మీనారాయణమ్మ, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో 235 మందికి ఉచిత కంటి పరీక్షలు



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెండ్లి మరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 235 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు నేత్ర వైద్యాధికారి పి.కృష్ణ దేవరాయలు తెలిపారు. పాఠశాలలో మొత్తం 255 మంది విద్యార్థులు ఉండగా అందులో 235 మంది హాజరయ్యారు వీరందరికీ నేత్ర పరీక్షలు చేయగా అందులో 32 మందికి కొంచెం నేత్రంలోపం ఉండడంతో స్పెక్టికల్స్ అవసరమని నిర్ధారించడం అయినది. వీరికి త్వరలోనే అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కంటికి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆశ, కస్తూర్బా పాఠశాల ఆరోగ్య కార్యకర్త పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి వైసీపీ శ్రేణులకు సూచించారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో పట్టణానికి చెందిన 41 వార్డుల కౌన్సిలర్లు మరియు ఇంచార్జ్ లతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేస్తే, పేద, మధ్య తరగతి పిల్లలు ఉన్నత విద్యకు దూరం అవుతారన్న విషయాన్ని ప్రతీ ఇంటికీ తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ ఖాజా మొహిద్దీన్, ప్రొద్దుటూరు వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జ్లు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌ను సందర్శించిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

## సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు పలు సమస్యలు డిఆర్ఎం దృష్టికి ఎర్రగుంట్ల-ఎరగుడిపాడు రాస్తా పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిఆర్ఎంకు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు వినతి



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఐసిఎల్ (అల్ట్రాటెక్) రైల్వే ట్రాక్ ను పరిశీలించారు. రైల్వే స్టేషన్ లోని పార్కింగ్, ప్లాట్ ఫారమ్ శుభ్రత, తాగునీటి సరఫరా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు రైల్వే సంస్థ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతోపాటు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఎరుగుడిపాడు రస్తా పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు కోరారు. ఆ మేరకు ఒక వినతి పత్రం డిఆర్ఎంకు సమర్పించారు. ఒకటో ప్లాట్ ఫారం దూరంగా ఉందని, రేకుల షెడ్డు నిర్మించాలని రెండో ప్లాట్నారంపై టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని అలాగే ఎంక్వ యిరీ వద్ద ఒక అటెండర్‌ను నియమించాలని వినతి పత్రంలో కోరారు. జువారి సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం గతంలో ఎరుగుడి పాడి రాస్తాలో రైలు మార్గం ఏర్పాటు చేసుకోవడంతో పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. వెంటనే రస్తాలో సొరంగ మార్గం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు పలు సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకువచ్చారు.




# తెల్లపాడు జడ్.పి.హైస్కూల్‌లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే




కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన "గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే" సందర్భంగా బుధవారం కలసపాడు మండలంలోని తెల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు చేతులు శుభ్రంగా ఉంచు కుంటూనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెల్లపాడు విలేజ్ హెల్త్ క్లినిక్, సి.హెచ్.ఓ. నవీన్ కుమార్ తెలిపారు.హ్యాండ్ వాషింగ్ ఏడు స్టెప్పులు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బయటికి పోయి వాచక ఆహారం తీసుకునే ముందు బాత్రూమ్ పోయి వాచక ఏదైనా వస్తువులు తగిలినపుడు తప్పక శుభ్రం చేసుకుంటే అంటుకున్న క్రిములు బాక్టీరియా తీసుకునే ఆహారం మన శరీరం లోకి వెళ్లకుండా అడ్డుకోగలం.సమస్త వ్యాధుల ను నివారించ వచ్చు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రసాద్ రెడ్డి, తెల్లపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి కాశయ్య, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం,ఏ.ఎన్. ఎం.సుజాత ఆశా వర్కర్లు విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లిగడ్డ రైతాంగాన్ని ఆదుకోవాలి

## కడప ఎంపీ అవినాష్ రెడ్డికి విన్నవించిన వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యులు సాయినాథ్ శర్మ



కమలాపురం, మేజర్‌న్యూస్: ఉల్లిగడ్డ పంటలు వేసి తీవ్రంగా నష్టపోయిన కమలాపురం నియోజకవర్గం రైతాంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డికి విన్నవించారు .పులివెందులలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం కమలాపురం నియోజకవర్గంలోని కొందరు రైతులు, పలువురు నాయకులతో కలిసి ఎంపీ అవినాష్ రెడ్డిని సాయినాథ్ శర్మ కలిసి ఉల్లిగడ్డ రైతుల బాధలను విన్నవించారు. గతంలో ఉల్లి కి బాగా డిమాండ్ ఉండడంతో మంచి పంట గిట్టుబాటుధర లభిస్తుందన్న ఆశతో గతంలో చేసిన అప్పులు తీరిపోతాయన్న ఆశతో ఉల్లి పంట సాగు చేసిన రైతుల ఆశలు అడియాశలయ్యాయన్నారు. కర్నూల్ జిల్లా లోని ఉల్లి పంట రైతాంగానికి హెక్టారుకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని కడప జిల్లా రైతాంగానికి సైతం హెక్టారుకు 50 వేల రూపాయల నష్ట పరిహారం ప్రభుత్వం ఇచ్చే విధంగా అధికార యంత్రాంగం పై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ మేరకు పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతుల కష్టాలు తాను తెలుసుకున్నానని జిల్లా కలెక్టర్ తో చర్చలు కూడా చేసామన్నారు. కడప జిల్లా ఉల్లి రైతాంగానికి ఆర్థిక సహాయం చేపించడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

# ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం

## ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య



మైదుకూరు మేజర్‌న్యూస్ : చాపాడు మండలం నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపేట సచివాలయం పరిధిలో లక్ష్మీపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం బుధవారం పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య, యం ఎల్ హెచ్ పి సుమలతలు వివరించడమైనది. ఈ సందర్భంగా యం.రాఘవయ్య మాట్లాడుతూ చేతులు కడుక్కుందాం – ఆరోగ్యాన్ని కాపాడుకుందాం చిన్న అలవాటు పెద్ద రక్షణ, తినే ముందు, వంట చేసే ముందు బయటి నుండి వచ్చిన తర్వాత, సబ్బుతో 20 సెకండ్లు చేతులు కడుక్కోవడం మనకు మన కుటుంబానికి రక్షణగా ఉంటుందని రాఘవయ్య తెలిపారు. తర్వాత యంఎల్‌హెచ్ పి. సుమలత మాట్లాడుతూ కాళ్ళు చేతులు కడుగు-అన్నం పెట్టమని అడుగు, కాళ్ళు చేతులు తోమేయ్- అన్ని క్రిములను తరిమేయ్, కాళ్ళు చేతులు శుభ్రత- ఆరోగ్యానికి భద్రత, తినడానికేందుకు తొందర-కాళ్ళు చేతులు కడుగు-ముందర, అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. చేతులు కడుక్కోవడం గురించి పద్ధతులు చేసి విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ లీలావతి, ఎఎన్ఎం కీర్తిదాయిని, ఆశా కార్యకర్తలు రూప కళ, పద్మావతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రధాత డా.ఏపిజె అబ్దుల్ కలాం

## బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్



కడప టౌన్, మేజర్‌న్యూస్ : అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బిజెపి జిల్లా కార్యాలయంలో బుధవారం బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్ కుమార్ సారథ్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యువతరానికి స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. అంచెలంచెలుగా ఎదిగి భారతదేశం గర్వం చే స్థాయికి వచ్చారని వివరించారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఆయన విశేష సేవలు అందించాలని కొనియాడారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండేవారన్నారు.వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ ఇంచార్జ్ మల్లికార్జున రెడ్డి. బాలకృష్ణ, ఓబులేసు, లక్ష్మణరావు, శ్రీనివాసులు. జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాల పంపిణీకి సహకరించండి

### వ్యవసాయ శాఖ కమిషనర్‌కి మద్దూరు వెంకటరామిరెడ్డి వినతి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసేందుకు సహకరించాలనిటిడిపి సీనియర్ నాయకులు మద్దూరు వెంకటరామి రెడ్డి వ్యవసాయ శాఖ కమిషనర్ డా. మనాజిర్ జీలానీ సమూన్ కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతాంగానికి సంబంధించినటువంటి పలు సమస్యలను తెలియజేస్తూ ప్రభుత్వం తరపున చేపట్టవలసినటువంటి చర్యల గురించి అభ్యర్థిస్తూ సీజన్ ప్రారంభానికి ముందే విత్తనాల పంపిణీ పూర్తి చేయాలని, సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని, సెనగ సాగును ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని, అందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని కోరారు. కమిషనర్ డా. మనాజిర్ జీలానీ సమూన్, మద్దూరు వెంకటరామి రెడ్డి వినతిని సానుకూలంగా స్వీకరించిన కమిషనర్ పులివెందుల నియోజకవర్గంలోని రైతుల సమస్యను పరిశీలించి, సెనగ విత్తనాలను సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతుల అవగాహన కల్పించాలి




**కాశినాయన, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతులలో ప్రత్యేక అవగాహన కల్పించాలని కాశినాయన మండల ప్రకృతి వ్యవసాయ సంచాలకులు ఎల్ వన్ జయరాం రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని శివాలయం దగ్గర ప్రకృతి వ్యవసాయంలో పనిచేస్తున్న ఐసిఆర్‌పిలు మాస్టర్ ట్రైన్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని రైతులు రసాయనిక పదార్థాలు వాడి వాటి నుండి వచ్చే పంటలు మనిషి ఆహారంగా తీసుకుంటే మనిషి ఆరోగ్యానికి దెబ్బతీస్తుందని సంకల్పంతో మన కేంద్ర ప్రభుత్వం సహజ సిద్ధంగా ప్రకృతిలో తయారయ్యే ఆవు పేడ ఆవుపంచికము నుండి తయారు చేస్తున్న ఎరువులు భూమిలో వేసి తద్వారా వచ్చే పంట ను మార్కెట్లో కొనుగోలు చేసి వచ్చే ఆదాయాన్ని కుటుంబ పోషణకు ఉపయోగించుకొని తద్వారా ఆరోగ్యవంతులుగా సమాజంలో ముందుకు సాగాలని సంకల్పంతో మండలంలో సుమారు 13 మంది ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఇలా కష్టపడి పనిచేసే వారికి గత ప్రభుత్వం పది నెలల జీతాలు ఇవ్వకపోయినా కూడా స్వచ్ఛందంగా వారికి అప్ప చెప్పిన పనులు చేసుకుంటూ, రైతులకు అందుబాటులో ఉంటూ, అటు అధికారులకు, ఇటు ప్రజలకు, మధ్యసంధానకర్తలుగా ఉంటున్న వీరి సేవలను గుర్తించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల క్లస్టర్ల యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలపై అవగాహన సదస్సు

**కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మహిళా కళాశాల (ఏ) లో విద్యార్థుల ప్రవేశ కార్యక్రమం ( స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం) రెండవ రోజు ఎన్ ఎస్ ఎస్ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఆర్థికశాస్త్ర విభాగాధిపతి డా. గంగిరెడ్డి విజయలక్ష్మీ దేవి మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ నినాదం నాట్ మీ బట్ యు అని, ఈ సేవా కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, మానవతా విలువలు పెంపొందిస్తుందని పేర్కొన్నారు.ఆమె విపత్తు నిర్వహణ శిక్షణ, రక్తదాన శిబిరాలు, సాక్షరతా ప్రచారాలు, పర్యావరణ హిత గణేశ విగ్రహాల పంపిణీ వంటి కార్యక్రమాలు వివరించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్‌గా ఉండటం ద్వారా విద్యార్థులు సమర్థవంతమైన నాయకులు, పరిపాలకులుగా ఎదగవచ్చని చెప్పారు.పరీక్షా నియంత్రకులు శ్రీ ఎన్. రాఘవేంద్ర అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఏ బి సి), ఆఫర్ ఐడి మరియు హాల్ టికెట్ నమోదు విధానం గురించి వివరించారు. ప్రిన్సిపల్ డా.వి. సలీంబాషా వక్తలను అభినందించి, విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లుగా చేరాలని పిలుపునిచ్చారు.

# కడప ఉక్కు పరిశ్రమ సంగతేంటి

### విభజన హామీల ఊసే లేకపోవడం దురదృష్టకరం
### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఏపి పునః వ్యవస్థీకరణ చట్టం కింద 13 షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు కావాల్సిన కడప జిల్లా ఉక్కు పరిశ్రమ సంగతేంటని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర అన్నారు. బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన 11 ఏళ్ల మోడీ పాలనలో విభజన హామీల అమలు ఊసే లేకపోవడం దురదృష్టకరమని, రాయలసీమకు తీరని అన్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు బహిరంగ సభకు ఏ ముఖం పెట్టుకుని వస్తారని నిలదీశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు కర్మాగారం, పోలవరం పూర్తి ఆయా అంశాలను పక్కన పెట్టడమే కాకుండా మిగులు జలాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ యధావిధి అమలుకు అఫిడవిట్ దాఖలు రాష్ట్రాన్ని, రాయలసీమ వ్యతిరేకత స్పష్టం అవుతుందన్నారు. రాయలసీమకు వ్యతిరేకంగా బిజెపి నేతలు కేంద్ర జలశక్తి, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లకు ఫిర్యాదు చేయడంతో పాటు నిధులు, నికర జలాల కేటాయింపుకు కర్నూలు డిక్లరేషన్ కడపలో గర్జన పేరుతో నిలువునా మోసం చేస్తున్నారన్నారు. ప్రధాని మోడీని ఏపి సిఎం చంద్రబాబు రాయలసీమకు ఆహ్వానం పలకడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి వెంకటరాములు, సహాయ కార్యదర్శులు బ్రహ్మం, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేద్దాం

### రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ప్రాంతంలోని ఉపాధ్యాయులు,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేస్తున్న ఎస్టియు సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 26వ తేదీన జరపనున్నామని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మేధావులు, శ్రేయోభిలాషులు మరియు ఎస్టీయూ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని రీజనల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి కోరారు. పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు కలసపాడు,కాశినాయన, బీ.కోడూరు,పోరుమామిళ్ల మండల శాఖల ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 78 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రభుత్వ విద్యారంగ అభి వృద్దే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా పలు పోరాటాలు,ఉద్యమాలు చేసిందన్నారు. అదే స్ఫూర్తితో పోరుమామిళ్ల ప్రాంతంలో కూడా ఎస్టియు పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా సామాజిక సేవలో సైతం ఎస్టియు తన వంతు సేవ చేస్తుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు,పాలకులు ఎవరైనా వెనకడుగు వేయకుండా ఎస్టీయూ ముందుండి నడిపిన ఉద్యమాలు పోరాటాల ఫలితంగానే నేడు ఉపాధ్యాయ లోకం పొందుతున్న పలు ప్రయోజనాలు సాధించుకోగలిగామన్నారు.కానీ ఆనాటి ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రయోజనాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ, ఉపాధ్యాయ, విద్యారంగాన్ని తిరోగమన బాట పట్టించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రదర్శించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం,రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, గురయ్య, మండల శాఖల ప్రధాన బాధ్యులు రవీంద్రబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకోనలో ఛాథర్మాస దీక్ష

**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలం వెలిదండ్ల దేవర కోనలో బుదవారం ఛాథర్మాస దీక్షవందరోజులకు చేరుకుంది. కాగా బుధవారం తాతిరెడ్డిపల్లి దివంగత భగవోత్తముడు గవిరెడ్డి నారపురెడ్డి ఆరాధన భాగవత పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. పారాయణంతో పాటుపండితుల ఉపాన్యాసములు జరిగాయి. అన్నదాన కార్యక్రమం జరిగింది. హరిహర భాగవత భక్త సమాజం నిర్వ హన లోఈ కార్యక్రమం కొనసాగింది. ధ్యానం తో కార్యక్రమం ముగిసింది స్తానిక సమాజం అధ్యక్షులునారాయణరెడ్డి తాతిరెడ్డిపల్లిసర్పంచి మల్లి కేశవరెడ్డి కదిరి లక్ష్మీ నరసింహ భాగవత భక్త సమాజం అధ్యక్షులు ఉమామహేశ్వరి నార్పల. దంతలపల్లి పులివెందుల భాగవత భక్త సమాజం పండితులు నారపురెడ్డి కుమారుడు రామేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు దత్త రాజా మునీంద్ర స్వామి రాయలసీమ భాగవతం మీడియా ఇంచార్జీ యాగంటిబాలకృష్ణారెడ్డి కదిరి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ అవార్డు అందుకున్న రామేశ్వరం పాఠశాల

### ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యాశాఖ అధికారులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అక్టోబర్ ఆరవ తేదీన స్వచ్ఛ అవార్డుల ప్రధాన ఉత్సవానికి పోరుమామిళ్ల మండలం రామేశ్వరంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల స్వచ్ఛ అవార్డుకు ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు పి. వెంకటయ్య, ఏ.కొండిశెట్టి లు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మరియు ఆయాను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ అవార్డు మండలంలోని మన పాఠశాలకు రావడం చాలా గర్వకారణం అని,పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం. రామకృష్ణారెడ్డి కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఎస్ టి యు రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు బి. బాలరాజ మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి ఎక్కడపని చేసినా గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో పాటు సొంతం గా డబ్బులు ఖర్చు పెట్టి పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలల కంటే మిన్నగ తయారు చేస్తారని,అది అందరికీ సాధ్యం కాదని తెలియజేశారు. ఎస్ టి యు పోరుమామిళ్ల మండల శాఖ అద్యక్షుడు కె. పుల్లయ్య మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి పదవీవిరమణ చెందిన కూడా పాఠశాలలో విద్యార్థులను చేర్పించి, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అంతర్ జిల్లా బదీలీలల్లో ప్రకాశం జిల్లా కు వెళ్లిన పి యస్ హెచ్ ఎమ్ పి. రామచంద్రారెడ్డిని,నూతనంగా విధుల్లో చేరిన సౌజన్య, ప్రియాంక ల తో పాటు లక్ష్మిదేవి, విజయభాస్కర్ రెడ్డి లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి సౌజన్య, వెంకట్రామిరెడ్డి, లక్ష్మిదేవి, జయరాములు, జయలక్ష్మి, కె. జె. ప్రవీణ్, విజయభాస్కర్ రెడ్డి, గురయ్య, మస్తాన్, బాల చెన్నయ్య, సీఎంఆర్టి రోజిలీన, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరసనలు




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రేపు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ బి.నాయబ్ రసూల్ తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు సంస్థలో విలీనం చేశుకుని నేరుగా వేత నాలు చెల్లించడానికి ఉన్న అభ్యంతరాలు ఏంటి. జేఎల్ ఎం గ్రేడ్2 లకు ఏపీఎస్ఇబీ సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేయడానికి అడ్డంకులేమిటి విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్ డిఏలను మంజూరు చేయడంలో అలసత్వం ఎందుకు ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ప్రశ్నించింది. అక్టోబర్ 15న జరగాల్సిన సమ్మె వాయిదా పడిన కారణంగా అక్టోబర్ 17న మధ్యాహ్నం 3 గంటల నుండి విద్యుత్ సౌధాలో పవర్ జేఏసీ తో చర్చలు జరుగుతాయి. ప్రభుత్వం హామీలు ఇచ్చారంటున్న సమస్యలపై ఎటువంటి నిర్దిష్టమైన సమయంలో పరిష్కరిస్తామనే స్పష్టత లేదు. మొత్తం ఉద్యమంలో కీలకమైన కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలనే అంశంపై యాజమాన్యం చేతులెత్తేసింది. నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంవత్సరానికి192 కోట్లు మిగులుతాయని లెక్క తేల్చిన, యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదు, సంస్థకు నష్టం చేసే నిర్ణయాల వైపే ఎందుకు వెళ్తోంది, వన్‌ఇండస్ట్రీ, వన్‌సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి జేఎల్‌ఎం2 లకు న్యాయం చేసేందుకు వచ్చిన ఇబ్బందులు ఏంటి, కార్మికులకు పెన్షన్ ఇవ్వడానికి చట్టాలు అడ్డు వచ్చే చట్టాలు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఇవ్వడానికి ఎందుకు అడ్డు కాదు. విద్యుత్ సంస్థలో, చర్చల పేరుతో, కమిటీల పేరుతో మసి పూసి మారేడు కాయ చేసే పద్ధతులు ఆపాలి, 17వ తేది చర్చలు జరిగే నేపథ్యంలో రాష్ట్రంలో 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు, మరో 30 వేల మంది ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. అందుకై చర్చల్లో మన డిమాండ్స్ సానుకూలంగా పరిష్కారానికై అక్టోబర్ 17న మధ్యాహ్నం 2 గంటలకు అన్ని జిల్లాల్లో ఎస్.ఇ ఆఫీసుల ముందు, దూర ప్రాంతాలైతే డీఈ, ఏఈ ఆఫీసుల ముందు ధర్నా, బైటాయింపు వంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలి. చర్చలకు వెళ్లిన వాళ్లు కాంట్రాక్ట్ కార్మికులకు 2022 పీఆర్సీ ఎరియర్స్ బకాయిలు, షిఫ్ట్ ఆపరేటర్లందరికీ ఒకే వేతనం, బిల్ కలెక్టర్స్, మీటర్ రీడర్స్, స్టోర్ హమాలీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, డిస్కంలను ప్రైవేటీకరణ విధానాలు ఆపడం వంటి అంశాలపైన స్పష్టమైన, రాతపూర్వకమైన ఒప్పందం లేకుండా సమ్మెను, పోరాటాన్ని ఉపసంహరించుకకోకూడదని స్ట్రగుల్ కమిటీ జేఏసీని డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. నాయబ్ రసూల్ జిల్లా అధ్యక్షులు బిఎన్ నాగసుబ్బయ్య డిస్కం ఉపాధ్యక్షులు శీలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు కార్యకర్తలతో ఎంపీ అవినాష్ రెడ్డి బిజీ బిజీ

**పార్టీ కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృత సమాలోచనలు**




**పులివెందుల, మేజర్‌న్యూస్:** జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసినటువంటి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలతో పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారం పై విస్తృత సమాలోచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా వైకాపా ఉన్నత స్థాయి నాయకులు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మరి ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి వివిధ సమస్యలపై వినతులు అందించగా కొన్నింటిని అధికారులతో చర్చించి పరిష్కరించారు అదేవిధంగా నాయకులతో పార్టీ తరపున చేపడుతున్నటువంటి ప్రజా వైద్యం ప్రజల హక్కు వినోదంతో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్నటువంటి కార్యక్రమాలకు సంబంధించి విధివిధానాలను మరియు పార్టీ బలోపేతానికి సంబంధించి గ్రామ వార్డు కమిటీ నియామకాల విషయాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని కాలరాస్తూ పేద ప్రజల ఆరోగ్యాన్ని హరించేలా అవలంబిస్తున్నటువంటి మద్యం విధానాలను సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వాటిని వ్యతిరేకిస్తూ వైకాపా పార్టీ మరిన్ని నినాదాలతో నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు.

## అన్న క్యాంటీన్లను పరిశీలించిన వైద్యాధికారి డాక్టర్ రమేష్

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్నా క్యాంటీన్లు ప్రజలకు నాణ్యత శుభ్రంతో కూడిన భోజనాన్ని అందించాలని ప్రజా వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆదేశించారు. మంగళవారం నగర పరిశీలనలో భాగం గా పాత బస్టాండ్ లోని అన్న క్యాంటీన్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అన్న క్యాంటీన్ లో ప్రజలు అన్నం తిన్న తర్వాత ప్లేట్లలో ఉన్న వ్యర్థాలను ఒకచోట వేసి క్యాంటీన్ శుభ్రంగా ఉంచాలని అక్కడ సిబ్బందికి సూచించారు. అన్నం వడ్డించే ప్లేట్లు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు కరపత్రాల పంపిణీ

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరం ,మాధవరం హ్యాపీ కిడ్స్ పాఠశాల యాజమాన్యం అనిల్‌కుమార్‌రెడ్డి కేవలం రెండు బ్రాంచ్‌లు నెలకొల్పి మరో 7 పాఠశాలలు నడుపుతున్నారని స్వయాన పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇంతవరకు విచారణ చేపట్టలేదని ఆర్జెడి శామ్యూల్ వైఖరికి నిరసనగా బుధవారం గుర్తింపు లేకుండా కొనసాగుతున్న కడప నగరంలోని బ్రాంచుల పేరుతో హ్యాపీ కిడ్స్ పాఠశాలలకు వెళ్లి వారి తల్లి దండ్రులకు విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి హ్యాపీ కిడ్స్ యాజమాన్యం కేవలం రెండు పాఠశాలల అనుమతి తీసుకొని మరో ఏడు పాఠశాలలో అనుమతులు లేకుండా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా సీబీఎస్సీ సిలబస్ అనుమతులు లేకపోయినప్పటికీవిద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు.గుర్తింపు లేకుండా కొనసాగేనందుకు, ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్, డిప్యూటీఈవో రాజగోపాల్ రెడ్డి, ఏడికి విజయ్ కుమార్, సూపర్డెంట్ బాబు నాయక్ కు ప్రతి రోజు 10,000 రూపాయలు డబ్బులు ఇస్తున్నట్లు స్వయంగా పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి బహిరంగంగా చెబుతున్నారన్నారు. విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న పేద బడుగు బలహీన వర్గాలను బ్రాంచ్ల పేరుతో మోసం చేస్తూ ఉంటే ఆర్జెడి కార్యాలయం ఎదుట విద్యార్థి యువజన ప్రజా సంఘాల



ఆధ్వర్యంలో గత మూడు రోజుల కిందట ఆందోళన చేసిన ఇంతవరకు ఆర్జెడి శామ్యూల్ విచారణ వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. కావున స్పందించి బ్రాంచ్లు గుర్తింపు లేకుండా కొనసాగుతున్న హ్యాపీ కిడ్స్ యాజమాన్యాన్ని చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే మరిన్నీ ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్, ఆర్ఎం పిఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ .యన్ .రాజా, ఎఐబిఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి బి. జగన్ నాయక్, ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు, ఎన్ఎన్ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఋతుపరమైన వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలోని మూడవ రోజు కార్యక్రమాల సందర్భంగా ఇందిరమ్మ కాలనీలో "ఋతుపరమైన వ్యాధులపై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుధీర్ రెడ్డి, జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సి. నరసింహారావు, అలాగే శ్రీ వీరస్వామి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర", "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్", "పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం" వంటి నినాదాలు వినిపించారు. ప్రజలతో మాట్లాడి, కాలువల్లో చెత్త వేయకూడదని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. శ్రీ వీరస్వామి మాట్లాడుతూ: "భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం. ఋతువులు మారే కొద్దీ పర్యావరణ పరిస్థితులు మారుతాయని. ఈ మార్పుల వల్ల మన ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని. ప్రతి ఋతువులో ప్రత్యేకమైన వ్యాధులు ప్రబలుతుంటాయని అన్నారు.డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తాయని, ఇవి దోమల ద్వారా వ్యాపిస్తాయని వివరించారు. డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ శీతాకాలంలో జలుబు, దగ్గు, గొంతు ఇన్ఫెక్షన్లు, వేసవిలో డీహైడ్రేషన్, సన్ స్ట్రోక్, చర్మ వ్యాధులు వంటి సమస్యలు వస్తాయని




తెలిపారు.తరువాత వారు ప్రజలకు సూచిస్తూ వ్యాధులను నివారించడం మన చేతుల్లోనే ఉంది. పరిశుభ్రతే ప్రథమ కర్తవ్యం. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండనీయకండి, గిన్నెలు, ట్యాంకులు మూతపెట్టి ఉంచండి. చెత్తను సరైన రీతిలో పారవేయండి. తాగునీటిని మరిగించి త్రాగండి. భోజనం ముందు మరియు తర్వాత చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోండని సూచించారు.పిల్లలు, విద్యార్థులు, యువత తమ ఇళ్లలో మాత్రమే కాకుండా పాఠశాలల్లో, స్నేహితుల మధ్య కూడా అవగాహనను విస్తరించాలన్నారు. "మన గ్రామం ఆరోగ్యంగా ఉంటే మన దేశం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ సచివాలయ సిబ్బంది గంగా గౌతమి, డీ.ఆర్. వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ ప్రజలు, వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణరెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించి, గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సహకరించాలన్నారు

# ముగిసిన ఓటు చోరీ కార్యక్రమం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓటు దొంగ గద్దె దిగు అవగాహన కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. గత నెల రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గం వ్యాప్తిగా చేరి ఓటు హక్కుల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.

**ఓటర్ల హక్కుల కోసం ఇంటింటి ప్రచారం**

మునిసిపాలిటీ వార్డుల్లో, బొజ్జావారిపల్లె, గోపవరం, శ్రీనివాస్ నగర్, భగత్‌సింగ్ కాలనీ, పెన్నా నగర్, కొత్తపల్లి పంచాయతీకి చెందిన అమృత నగర్ ప్రాంతాల్లో ఓటు చోరీలను అరికట్టే సంతకాల సేకరణ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి. ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ఓటు హక్కు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ఓటు చోరీలు దేశానికి ప్రమాదం అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటే ప్రజల హక్కులను కాపాడటమేనని స్పష్టం చేశారు.

**రాహుల్ గాంధీ, షర్మిలారెడ్డి పిలుపు మేరకు ఉద్యమం**

రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు.

"ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ" అనే నినాదంతో కార్యకర్తలు ప్రజల్లోకి చేరి అవగాహన కల్పించారు.

ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై సంతకాలు సేకరించి కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ద్వారా ఏపీ సీసీకి పంపడం జరిగింది. ఇప్పటివరకు 12,345 సంతకాలు సేకరించారు.

**ప్రజల స్పందన ఆనందకరం ఇర్ఫాన్ భాష**

గ్రామాల్లో, పట్టణంలో ఇర్ఫాన్ బాషా పర్యటించగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఇర్ఫాన్ బాషాకు వివరించగా, ఆయన వాటిని పార్టీ స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ప్రతి సభలో ప్రజాస్వామ్య విలువలను, ఓటు హక్కు ప్రాధాన్యాన్ని స్పష్టంగా వివరించారు.




**ప్రజల స్వరం అణచివేస్తున్న పాలనపై ఇర్ఫాన్ భాష ఆవేదన**

ఇది ప్రజల స్వరం వినిపించని పాలన. మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలు కేంద్ర నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నాయని ఇర్ఫాన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవితం భారమైందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల గళం వినిపించకపోవడం ఆందోళనకరమని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ధ్యేయం -ప్రజాస్వామ్య పరిరక్షణ**

భగత్‌సింగ్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలను నిలబెట్టే శక్తి కాంగ్రెస్ పార్టీదేనని ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు.

"ఓటు దొంగ - గద్దె దిగు" ఉద్యమం ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా ప్రజాస్వామ్య బలపరిచే దిశగా ఒక బలమైన అడుగని ఆయన పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్య పరిరక్షణే దేశ రక్షణ" అనే నినాదంతో ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ ఇర్ఫాన్ బాషా నేతృత్వంలో సాగిన అవగాహన యాత్ర ప్రజల్లో విశేష స్పందన లభించింది.

## నేడు సిఎస్ఐ నంద్యాల డయాసిస్ పీఠాధిపతులు రైట్. రెవరెండ్. సంతోష్ రాక

**కలసపాడు మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడు కు చెందిన రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు సిఎస్ఐ నంద్యాల డయాసిస్ ఆరవ బిషప్‌గా నియమితులైనారు. వీరు నంద్యాల డయాసిస్ కి వైయస్సార్ కడప జిల్లా నుండి ఎన్నికైన మొదటి బిషప్. వీరిని కలసపాడు చర్చి కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు, సంఘం, యువజన సంఘం వారు నేడు 16 తేదీ గురువారం ఉదయం 10 గంటలకు బిషప్ నేడుసంతోష్,బ్యూలా జాస్మిన్ దంపతులు మరియు డయాసిస్ అధికారులు రెవ.మేకల రాజేంద్ర , బైళ్ళ ప్రభుదాస్,రెవ.నందం



ఐజక్, రెవ.బండి సామ్యూల్, మూరతోటి స్టీఫెన్, నాగదాసరి ప్రతాప్ గార్లను కలసపాడులోని స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ నుండి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయం వరకు నూతనంగా ఏర్పడిన కమిటీ ఆధ్వర్యంలో కందుల రవి చెక్కభజన బృందంతో ఊరేగింపుగా కలసపాడు పురవీధుల గుండా చర్చి దగ్గరకు వెళ్తారు.అక్కడ ప్రార్థనలు చేసుకున్న వెంటనే సన్మాన కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ రెవరెండ్ సింగమల ఆశీస్ గాబ్రియల్, బత్తుల వినయ్ దాస్, పెద్దిటి సైమన్ సత్యబాబు, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, కారు శకుంతలమ్మ, పబ్బతి ప్రసన్న కుమార్, నాగదాసరి రాహుల్,వరద మేరీ ప్రసన్న కుమారి, మేస సరళ సలోమి, కూరపాటి మేరమ్మ మరియు సింగమల కీర్తికావేరి, పెట్లు వసంత రాజ కుమారి, కారు.జె. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.